మానుకోటలో దొంగల హల్ చల్

- నాలుగు ఇండ్ల తాళాలు పగులగొట్టి చోరీ
- రూ.2.26 లక్షల నగదు, 2 తులాల బంగారం, 125 తులాల వెండి అపహరణ

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 24: మహబూబాబాద్ పట్టణంలో శుక్రవారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. శిఖార్‌కాన్ గడ్డలో నాలుగు ఇండ్ల తాళాలు పగులగొట్టి రూ.2.26 లక్షల నగదు, 2 తులాల బంగారం, 125 తులాల వెండి అపహరించారు. బాధితుల కథనం ప్రకారం.. పట్టణంలోని శిఖార్‌కాన్‌గడ్డకు చెందిన షేక్ మక్సూద్, మసూద్, నసీమా, అంకూశ్ శుక్రవారం రాత్రి కేసముద్రం మండలంలోని అన్నారం షరీఫ్ దర్గాకు వెళ్లారు. తిరిగి వచ్చే సరికి ఇండ్ల తాళాలు పగులగొట్టి ఉన్నాయని, మక్సూద్ ఇంట్లో 30 తులాల వెండి, రూ.16వేల నగదు, మసూద్ ఇంట్లో 2 తులాల బంగారం, 60 తులాల వెండి, రూ.1.5 లక్షల నగదు, నసీమా ఇంట్లో 35 తులాల వెండి, రూ.20వేల నగదు, అంకుశ్ ఇంట్లో రూ.40వేల నగదు అపహరించినట్లు తెలిపారు. తాము చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, దైవ దర్శనానికి వెళ్లి వచ్చేసరికి ఇలా జరిగిందని బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, క్లూస్ టీం ద్వారా వివిధ కోణాల్లో విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.

విద్యాసాగర్‌ను పరామర్శిస్తున్న ఎంపీ కవిత

బాధితులకు ఎంపీ కవిత పరామర్శ

డోర్నకల్, ఫిబ్రవరి 24: బీఆర్ఎస్ పార్టీ డోర్నకల్ పట్టణ అధ్యక్షుడు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్ ఇటీవల గుండెపోటు రావడంతో స్టంట్ వేశారు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత శనివారం స్వగృహంలో ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ వాంకడోత్ వీరన్న, బీఆర్ఎస్ నాయకులు హరిలాల్, సలీం పాషాను ఎంపీ కవిత పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, కౌన్సిలర్ పొట్టు జనార్దన్, ఉ పేందర్, రాము, రమేశ్, గౌస్, చంటి పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న శ్రీనివాస్

'ఉపాధి హామీ' చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలి

డోర్నకల్, ఫిబ్రవరి 24: ఉపాధిహామీ చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని అమ్మపాలెంలో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో సమగ్ర సర్వేలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత ఉన్నందున పని ప్రదేశాల్లో నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. శ్యామల, స్వాతి, పద్మ, స్వాతి, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-323107

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957

WANTED

★ Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: 8121554649, 9391660036. NTW-000

★ Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: +91 8712312528. NTW-5693

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443-All

HOUSE FOR SALE

★ Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785. NTW-323208

B.SC NURSING ADMISSIONS

★ B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: 8801456289 & 7675882992. NTW-0353

PLOT FOR SALE

★ ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ॥ 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక 9581478475 NTW-323017

★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

ప్లాట్లు కొనబడును

★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522. NT-313886

లీజుకు ఇవ్వబడును

★ నర్సంపేటలోని మల్లంపల్లి మెయిన్‌రోడ్డుకు 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజుకు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజుకు ఇవ్వబడును. పూర్తి వివరాలకు సంప్ర: 9346476574. NTW-322986

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

తల్లుల వనప్రవేశం

- వైభవంగా చింతలగట్టు సమ్మక్క-సారలమ్మ జాతర
- లక్షలాధిగా తరలివచ్చిన భక్తులు

గూడూరు, ఫిబ్రవరి 24 : మూడు రోజులపాటు భక్తుల కు దీవెనలు అందించిన సమ్మక్క- సారలమ్మ శనివా రం తిరిగి వన ప్రవేశం చేశారు. మండలంలోని చింతలగట్టు వట్టివాగు సమ్మక్క-సారలమ్మ జాతర మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ నెల 21న జాతర ప్రారంభమై 24న సాయంత్రం ముగిసింది. జాతర కమిటీ సభ్యులు నిర్ణయించిన తేదీల కం టే వారం రోజులుకు ముందు నుంచే భక్తులు అమ్మవార్ల గద్దెల వద్ద పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు చేరిన తర్వాత అమ్మవార్లను లక్షలాదిగా భక్తులు తరలివచ్చి దర్శించుకొన్నారు. శనివారం సమ్మక్కను సూర్యుడు గుట్టకు, సారలమ్మను మట్టెవాడకు, పగిడిద్దరాజును జగన్నాయకులగూడెం, గోవిందరాజును మచ్చర్ల గ్రామంలోని కుమ్రంభీంనగర్, నాగులమ్మను కొత్తగూడ మండలం గోపాలపురం, జంపన్నను గరిమెళ్లకు పూజారులు, వడ్డెలు, కమిటీ సభ్యులు గిరిజన సంప్రదాయం ప్రకారం దేవతల స్థానాలకు చేర్చారు. జాతరను విజయవంతం చేసినందుకు అధికారులు, పోలీసులు, భక్తులకు జాతర ప్రధాన పూజారి దారం సిద్దూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షుడు పెనుక నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఈసం సహదేవ్, పూజారుల సంఘం ప్రధాన కార్యదర్శి కారం లక్ష్మయ్య, జాతర కమిటీ బాధ్యులు వాసం భద్రయ్య, తాటి సుధాకర్, సన్ప వీరస్వామి, పూనెం జనార్దన్, దారం సురేశ్, పోతయ్య, వజ్జయ్య, సాంబరాజు, వీరభద్రం, అశోక్, భద్రమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

గూడూరు : సమ్మక్కను వనానికి తీసుకెళ్తున్న పూజారులు, వడ్డెలు

బయ్యారం : సమ్మక్క-సారలమ్మను దర్శించుకుంటున్న జడ్పీ చైర్‌పర్సన్ బిందు

వనదేవతలకు జడ్పీ చైర్‌పర్సన్ పూజలు

బయ్యారం : మండల పరిధి గంధంపల్లిలోని నంది మేడారం ఆలయంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మను శనివారం జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు దర్శించుకొని పూజలు చేశారు. ప్రజలందరినీ చల్లగా చూడాలని, వర్షాలు కురిసి పంటలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎంపీటీసీ అంగోత్ కాంతి ఉన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

కురవి, ఫిబ్రవరి 24: మండలంలోని నేరడ గ్రామ పొలిమెర గుట్టలోని స్వయంభు లక్ష్మీనరసింహస్వామి కల్యాణం శనివారం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం మాఘమాస పౌర్ణమి రోజున కల్యాణం జరిపించడం పూర్వం నుంచి వస్తున్నది. కల్యాణ తంతుకు సామాగ్రిని బాల్నే మృత్యుంజయ, దేవకమ్మ ఇంటి నుంచి డప్పుచప్పుళ్ల మధ్య గుట్ట వద్దకు తీసుకెళ్లారు. అర్చక దంపతులు సుధాకర్‌శాస్త్రి, కళావతి నూతన విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. భక్తులు కల్యాణంలో పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు సుధాకరాచారి, మహేశ్వరాచార్యులు కల్యాణతంతును శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్ దంపతులు, జగన్, బాల్నే సుమన్, ప్రసాద్, రమణ, భాస్కర్, మంగతాయ, కృష్ణ, ప్రసన్నకుమార్ దంపతులు హాజరయ్యారు. భజన కళాకారులు యాలాద్రి, వెంకన్న, రాములు, రామచంద్రు పాల్గొన్నారు.

కురవి : కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

గార్ల: కల్యాణం తిలకిస్తున్న భక్తులు

కనుల పండువగా తిరుపతమ్మ, గోపయ్య కల్యాణం

గార్ల: మండల కేంద్రం శివారులోని పాకాల ఏటి ఒడ్డున ఉన్న తిరుపతమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శనివారం తిరుపతమ్మ, గోపయ్య స్వాముల కల్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. 50 ఏళ్లుగా శీలంశెట్టి వంశీయులు తిరుపతమ్మ తల్లి కల్యాణం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా మాఘశుద్ధ పౌర్ణమి రోజు తిరుపతమ్మ, గోపయ్య స్వామి కల్యాణం నిర్వహిస్తారు. ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణాన్ని తిలకించి తరించారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమంలో శీలంశెట్టి రాంభద్రయ్య, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు పరిహారం మంజూరు చేయాలి : ఎమ్మెల్యే

తొర్రూరు, ఫిబ్రవరి 24: నియోజకవర్గ అభివృద్ధిని కోరుతూ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో చెన్నూరు రిజర్వాయర్ భూములు కోల్పోయిన బాధిత రైతులు, పాలకుర్తి రిజర్వాయర్ బొమ్మర గ్రామంలో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా రైతులకు సాగు నీరు అందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించి, బాధిత రైతులను ఆదుకుంటామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారన్నారు.

మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

బడికెళ్లడం ఇష్టం లేక..

కిడ్నాప్‌కు యత్నించారంటూ విద్యార్థిని కట్టుకథ

- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఘటన
- పోలీసులు ప్రశ్నించడంతో అసలు విషయం వెలుగులోకి

వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై ఉపేందర్

బయ్యారం, ఫిబ్రవరి 24: బడికి వెళ్లడం ఇష్టం లేని ఓ విద్యార్థిని తనను కిడ్నాప్ చేయబోయారంటూ అల్లిన కట్టుకథ తల్లిదండ్రులు, పోలీసులను కంగారు పెట్టించింది. మండలంలోని జగ్గతండాకు చెందిన పదెండ్ల బాలిక బయ్యారంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నది. శనివారం ఉదయం బడికి వెళ్లడం ఇష్టం లేదంటూ మారాం చేసింది. తల్లిదండ్రులు నచ్చజెప్పడంతో బడికి వెళ్లేందుకు అంగీకరించగా, సైకిల్‌పై వదిలి రావాలని అక్కను వెంట పంపించారు. కొద్ది దూరం వచ్చాక 'నేను స్కూల్‌కు వెళ్తాను.. నీవు ఇంటికి వెళ్లు' అంటూ అక్కను వెనక్కి పంపింది. కాకతీయనగర్ వద్దకు రాగారే అటుగా బైక్‌పై వస్తున్న ఓ వ్యక్తి తనను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించాడని ఏడ్చుకుంటూ స్థానికులకు చెప్పింది. వారు పోలీసులు, విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో అక్కడికు చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. అనంతరం తల్లిదండ్రులు విద్యార్థినిని ఇంటికి తీసుకెళ్లారు. అయితే ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీంతో ఎస్సై ఉపేందర్ ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విద్యార్థిని కిడ్నాప్ యత్నం ఘటన వాస్తవం కాదని తెలిపారు. బాలిక చెప్పిన అంశాలను బట్టి పలు చోట్ల సీసీ ఫుటేజీలను పరిశీలించగా ఘటనకు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లేకపోవడంతో అనుమానం వచ్చి తల్లిదండ్రుల సమక్షంలో మరోసారి ప్రశ్నించినట్లు చెప్పారు. 'తనకు బడికి పోవడం ఇష్టం లేదని, అందువల్ల అలా చెప్పానని' విద్యార్థిని చెప్పిందని ఎస్సై పేర్కొన్నారు. కిడ్నాపర్ల ప్రచారంలో తల్లిదండ్రులు ఎలాంటి భాయాందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎప్పటికప్పుడు పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ప్రజలకు భయాందోళన కలిగించే విషయాలను సోషల్ మీడియాలో వైరల్ చేయవద్దన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కురవి, ఫిబ్రవరి 24: మండల కేంద్రంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని 11కేవీ లైన్ మరమ్మతుల సందర్భంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఇందుకు లబ్ధిదారులు సహకరించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నర్సింహులపేట, ఫిబ్రవరి 24: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో వసతులు, ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ సైదులు, సిబ్బంది ఉన్నారు.

చదువుతోపాటు విలువలు అవసరం

నర్సింహులపేట, ఫిబ్రవరి 24: విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వ విలువలు, సంస్కృతీ సంప్రదాయాలు అవసరమని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటించి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కురవి(సీరోలు): రాష్ట్రంలోని 23 ఏకలవ్య గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని సీరోలు ఈఎంఆర్ఎస్ పాఠశాల హెచ్ఎంఎన్ చైతన్య తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1380 సీట్లు ఉన్నాయని, అర్హులైన బాలబాలికలు ఈ నెల 22 నుంచి మార్చి 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు హెచ్‌టీటీపీఎస్://టీఎస్ఈఎంఆర్ఎస్.తెలంగాణ.జీవోవీ.ఇన్ వైబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

కేసముద్రం, ఫిబ్రవరి 24: మండలంలోని మహమూద్ పట్నం గ్రామంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు శనివారం సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. 50 మంది విద్యార్థులకు రూ.5 వేల విలువ చేసే ఫ్యాట్స్ పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నీలిమా, ఉపాధ్యాయులు సామల నర్సయ్య, చాగంటి రాములు, వీరేందర్, కేజీబీవీ పీఆర్‌టీలు ఎన్ సుష్మ, ఎస్‌కే రహిమా, పీజీ సీఆర్‌టీలు సృజన, అనిత, అపర్ణ, అకౌంటెంట్ స్నేహలత, ఏఎన్ఎం వసంత, హెల్త్ డిపార్ట్‌మెంట్ బీ శ్రీనివాస్, తిమ్మంపేట జీపీ కారోబార్ మందుల పెంటయ్య, ఆశ కార్యకర్తలు లకావత్ కవిత, జాటోత్ జ్యోతి, సీనమ్మ, పొన్నం కవిత, కళాధర్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

డోర్నకల్: మహిళలు, సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్డీవో పురుషోత్తం అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలను బలపేతం చేయాలన్నారు. అనంతరం ఏపీఎం శంకర్, సీసీలు డీఆర్డీవోకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అడిషనల్ డీఆర్డీవో సుధాకర్, ఆర్ఎం మధు, హెచ్ఆర్‌పాల్, ఏపీఎం శంకర్, సీసీలు రాధ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 24: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ ప్రజా, కార్మిక, వ్యవసాయ వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేశ్, హలావత్ లింగన్న అన్నారు. శనివారం పట్టణంలోని వివేకా నందా సెంటర్‌లో మోదీ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించాలని, విద్యుత్ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని, నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. వెంటనే రైతులకు ప్రయోజనం కలిగే విధానాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో దేవేందర్, హుస్సేన్, విజయ్, సుధాకర్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు బుక్స్ అందజేస్తున్న కిషన్‌నాయక్

యువత మహనీయుల చరిత్రను తెలుసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 24: నేటి యువత మహనీయుల చరిత్రను తెలుసుకోవాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహనీయుల చరిత్ర గల బుక్స్‌ను అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టోప్సాకు ఆయన అందజేసి మాట్లాడారు. దేశంలోని గొప్ప వ్యక్తుల భావాలను ప్రజలకు తెలిపే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సాహూ మహరాజ్ నారాయణగురు వంటి మహనీయుల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వాసం ఆనంద్‌కుమార్, సురు ఐలయ్య, కొప్పుల రమేశ్ పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

దంతాలపల్లి, ఫిబ్రవరి 24: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆదివారం డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆగపేటలో ముగ్గురు, దంతాలపల్లిలో 5, పెద్దముప్పారంలో 4, రేపోణిలో 2, కుమ్మరికుంట్లలో 2, వేములపల్లిలో 3, మొత్తం 19 కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని, లబ్ధిదారులు సకాలంలో రావాలని పేర్కొన్నారు.

బీజేపీ లీగల్‌సెల్ కోకన్వీనర్‌గా హుస్సేన్ నాయక్

కురవి, ఫిబ్రవరి 24: బీజేపీ అనుబంధ సంస్థ, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర లీగల్‌సెల్ కో కన్వీనర్‌గా మండలంలోని గాజతండాకు చెందిన బానోత్ హుస్సేన్ నాయక్ నియామకమయ్యాడు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర కమిటీ, పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ కళ్యాణ్‌కు హుస్సేన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

రామాలయంలో అన్నదానం

చిన్నగూడూరు, ఫిబ్రవరి 24: మండల కేంద్రంలోని రామాలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నగూడూరుకు చెందిన భక్తులు అయోధ్యలోని రామాలయాన్ని దర్శించుకొని వచ్చిన సందర్భంగా గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానంలో గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాడిపల్లి నర్సయ్య, సత్యనారాయణ, మోడెం భిక్షం, సుదగాని వెంకటయ్య, మండలి నర్సయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

డబ్బు లివ్వలేదని హత్య

టవల్‌తో భార్యకు ఉరేసి చంపిన భర్త

గూడూరు, ఫిబ్రవరి 24: మద్యానికి బానిసైన ఓ భర్త డబ్బుల కోసం భార్యను హత్య చేసిన ఘటన మండలంలో జరిగింది. ఎస్సై నగేశ్ కథనం ప్రకారం.. అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన పిట్టల వెంకటమ్మ (58), కనకమల్లు అనే వృద్ధ దంపతులు జీవిస్తున్నారు. వెంకటమ్మ కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా భర్త మద్యానికి బానిసయ్యాడు. శుక్రవారం రాత్రి వెంకటమ్మను కూలీ డబ్బులు ఇవ్వాలని కనకమల్లు గొడవకు దిగాడు. ఆమె ససేమిరా అనడంతో ఆవేశంలో తువాల తీసి వెంకటమ్మకు ఉరివేసి హత్య చేసి అక్కడి నుంచి పారిపోయాడు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతురాలి కుమారుడు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దాతలు దయచూపండి..

- నరాల వ్యాధితో అవస్థలు పడుతున్న పేద మహిళ
- ఆర్థిక సాయం కోసం ఎదురు చూపు

బయ్యారం, ఫిబ్రవరి 24: రెక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పోతురాజు మనీషా కొంత కాలంగా ఎంఎంఎన్ (నరాల బలహీనత, కండరాలు పనిచేయకపోవడం) వ్యాధితో బాధపడుతున్నది. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు వారం రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు తీసుకెళ్లి వైద్యం చేయిస్తున్నారు. అయితే పేద కుటుంబం కావడంతో ప్రతిరోజు మందుల ఖర్చు వేల రూపాయలు అవుతుండగా, కొనుగోలు చేసేందుకు సైతం డబ్బులు లేవు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారు. మనీషాకు ఇద్దరు పిల్లలు ఉండగా, తల్లి ప్రేమకు దూరమై ఇంటి వద్ద బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. మనీషాకు సరైన వైద్యం అందించలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబం దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నది. ఈ క్రమంలో కాలనీ యువకులు సోషల్ మీడియా ద్వారా విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. దాతలు తమ వంతు సాయం చేయాలని అర్థిస్తున్నారు. సాయం చేసేవారు ఫోన్ నంబర్ 98480 04991కు గూగుల్‌పే, ఫోన్‌పే చేయాలని